ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 20.01.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దావోస్‌లో ఐదు రోజుల పాటు జరిగే 55వ ప్రపంచ ఆర్థిక వార్షిక సమావేశం లో ఈరోజు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, పలువురు మంత్రులు పాల్గొంటున్నారు.

2. అఖిల భారత చట్ట సభ సభాధ్యక్షుల 85వ సమావేశం ఈరోజు పట్నాలో జరుగుతుంది.

3. అమెరికా నూతన అధ్యక్షుడిగా రెండవసారి డొనాల్డ్ ట్రంప్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

4. మొట్టమొదటి ఖో ఖో ప్రపంచ కప్ టైటిళ్లను భారత పురుషుల , మహిళల జట్లు గెలుచుకుని చరిత్ర సృష్టించా యి. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

**WORLD ECONOMIC FORUM**

55వ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం ఈరోజు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రారంభమవుతుంది. ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో, భారతదేశ సమ్మిళిత వృద్ధి, డిజిటల్ విప్లవ నమూనా పై ప్రధానంగా చర్చిస్తారు . భారత ప్రతినిధి బృందానికి కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ , జల్ శక్తి శాఖ మంత్రి సి ఆర్ పాటిల్ , పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాస్వాన్ , నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి నాయకత్వం వహిస్తున్నారు.

**NSD**

**AIPOC**

అఖిల భారత చట్ట సభ సభాధ్యక్షుల (AIPOC) 85వ సమావేశం ఈరోజు పాట్నాలో ప్రారంభమవుతుంది. 43 సంవత్సరాల విరామం తర్వాత బీహార్‌లో జరుగుతున్న రెండు రోజుల సమావేశాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తారు. దేశవ్యాప్తంగా వివిధ శాసనసభలు, లోక్‌సభ, రాజ్యసభల నుండి సభాపతులు "రాజ్యాంగం 75వ వార్షికోత్సవం: రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడంలో పార్లమెంట్ , రాష్ట్ర శాసనసభల సహకారం" అనే అంశంపై చర్చిస్తారు.

**NSD**

**DONALD TRUMP OATH**

అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తారు. అమెరికా ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్ ట్రంప్ చేత వాషింగ్టన్ డిసిలో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. భారత కాలమానం ప్రకారం రాత్రి 8:30 గంటలకు ఈ ప్రమాణ స్వీకారం జరుగుతుంది. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ట్రంప్ తన ప్రభుత్వ ప్రారంభోత్సవ ప్రసంగం చేస్తారు. అలాగే జెడి వాన్స్ అమెరికా ఉపాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చే స్తారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అనేక మంది విదేశీ నాయకులు హాజరవుతారు. మన దేశం నుంచి విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈ కార్యక్రమానికి హాజరవుతారు. అతిథులలో టెస్లాకు చెందిన ఎలోన్ మస్క్ , అమెజాన్‌కు చెందిన జెఫ్ బెజోస్ , మెటాకు చెందిన మార్క్ జుకర్‌బర్గ్ , ఆపిల్‌కు చెందిన టిమ్ కుక్, ఓపెన్‌ఏఐకి చెందిన సామ్ ఆల్ట్ మాన్ కూడా ఉన్నారు. ప్రమాణ స్వీకారో త్సవానికి ముందు నిన్న రాత్రి 78 ఏళ్ల ట్రంప్ వాషింగ్టన్ డిసిలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. తన అధ్యక్ష పదవి తొలి రోజున అనేక కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేయాలని యోచిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

**NSD**

## JAISHANKAR - JAPAN & AUSTRALIA

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు వాషింగ్టన్ డిసిలో జపాన్ విదేశాంగ మంత్రి తకేషి ఇవాయాను కలు సుకున్నారు. క్వాడ్‌కు సంబంధించిన ద్వైపాక్షిక సహకారంలో పురోగతి , పరిణామాలను చర్చించామని సామాజిక మాధ్యమంలో విదేశాంగ డాక్టర్ జైశంకర్ తెలిపారు. ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌ను కూడా డాక్టర్ జై శంకర్ కలుసుకున్నారు.

**NSD**

## POST - 75 YEAR CONSTITUTION

భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాల అయిన సందర్భంగా తపాలా శాఖ న్యూఢిల్లీలో మూడు రోజుల కార్యక్రమాన్ని ఇప్పుడు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం జాతీయ పాత తపాల బిళ్లల సేకరణ ఫిలాటెలీ మ్యూజియంలో జరుగుతోంది. ఈ వేడుకల సందర్భంగా, ఎగ్జిబిషన్, క్విజ్, స్టాంప్ సఫారీ , వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నారు. కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈరోజు ఫిలాటెలీ మ్యూజియాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, భారత రాజ్యాంగం మన దేశాన్ని పురోగతి, సంక్షేమ మార్గంలో ముందుకు తీసుకెళ్లడానికి దివిటిగా మార్గ దర్శకత్వం వహిస్తుందని అన్నారు.

**సౌండ్ బైట్ ... జ్యోతిరాదిత్య సింధియా**

రాజ్యాంగం, ఫిలాటెలీ, ఇండియా పోస్ట్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వారిని ఈ మ్యూజియానికి తీసుకువచ్చామని జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు.

**NSD**

## EPFO

ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (EPFO) సభ్యుల వివరాలను మెరుగుపరిచే ఆన్‌లైన్ ప్రక్రియ సరళీకృతం అయింది. ఆధార్ ద్వారా ఇప్పటికే యూనివర్సల్ అకౌంట్ నంబర్ ధృవీకరణ పొందిన సభ్యుల పేరు , పుట్టిన తేదీ , లింగం, జాతీయత, తండ్రి లేదా తల్లి పేరు , ఉద్యోగంలో

చేరిన తేదీ , సంస్థను విడిచిపెట్టిన తేదీ వంటి వివరాల పత్రా లను అప్‌లోడ్ చేయవలసిన అవసరం లేకుండా ఇకపై మెరుగుపరుచుకోవచ్చు.

**NSD**

## MANDAVIYA - INFORMAL SECTOR

అసంఘటిత రంగ కార్మికుల క్రమబద్ధీకరణ, సాంఘీక భద్రతకు సంబంధించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులకు వివిధ భాగస్వామ్య సంస్థల ద్వారా భద్రతను అందించే అవకాశాలను పరిశీలించడం ఈ సమావేశాల లక్ష్యంగా ఉంది. ఆసియా పసిఫిక్ ప్రాంతానికి చెందిన విధానకర్తలు, సామాజిక సంక్షేమ కార్యకర్తలు, సామాజిక భద్రత సంస్థలు ఈ సమావేశాల్లో పాల్గొంటాయి. 150 మందికి పైగా ప్రతినిధులు పాల్గొనే రెండు రోజుల సదస్సులో అసంఘటిత రంగ కార్మికులకు భద్రతను పెంపొందించే వ్యూహాలు, పరిష్కారాల గురించి ఈ సందర్భంగా చర్చలు జరుగుతాయి.

**NSD**

## MAHAKUMBH - FOOD SAFETY

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్ 2025లో లక్షలాది మంది భక్తులకు సురక్షితమైన, పరిశుభ్రమైన ఆహారం లభ్యతను అందించడానికి భారత ఆహార భద్రత , ప్రమాణాల ప్రాధికార సంస్థ FSSAI భారీ స్థాయిలో పటిష్టమైన చర్యలను అమలు చేసింది. ఆహార భద్రతా అధికారులను, మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లను నియమించిం ది. తద్వారా, ఆహార నాణ్యత పట్ల అవగాహన ప్రచారాలు నిర్వహిస్తోంది. మహా కుంభమేళా సమయంలో ఆహార భద్రత , నాణ్యత ప్రాముఖ్యతను చాటిచెప్పడానికి FSSAI ముందంజలో ఉంది.

**NSD**

## KHO KHO WORLD CUP

తొలిసారిగా జరిగిన ఖో ఖో ప్రపంచ కప్ చాంపియన్ షిప్ ల టైటిళ్లను భారత పురుషుల, మహిళల జట్లు గెలుచుకుని చరిత్ర సృష్టించాయి. నిన్న రాత్రి ఢిల్లీ లోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో భారత జట్లు అత్యంత ప్రతిభ కనబరిచి ఈ టైటిళ్లు దక్కించుకున్నాయి. భారత పురుషుల జట్టు నేపాల్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో 54-36 స్కోరుతో విజయం సాధించింది. అంతకుముందు, భారత మహిళల జట్టు తమ ఫైనల్ మ్యాచ్ లో 78-40 స్కోరుతో నేపాల్‌ను ఓడించింది.

**PREZ-PM - KHO KHO**

తొలి ఖో ఖో ప్రపంచ కప్‌ను గెలుచుకున్న భారత పురుష , మహిళా జట్టును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. దేశంలోని ఈ సాంప్రదాయ ఆటలో క్రీడాకారులు ఆధిపత్యాన్ని ప్రదర్శించారని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో రాష్ట్రపతి తెలిపారు. మన బాలికలు , బాలుర చారిత్రాత్మక విజయం దేశంలోని యువతకు స్ఫూర్తినిస్తుందని , ఆటకుమరింత ప్రజాదరణ లభిస్తుందని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా రెండు జట్లను అభినందించారు. ఈ చారిత్రాత్మక విజయం వారి అసమాన నైపుణ్యం , సంకల్పం, జట్టు కృషి ఫలితమని అన్నారు.

**NSD**

**DAY HOCKEY-HIL**

ఈరోజు రాంచీలోని మారంగ్ గోమ్కే జైపాల్ సింగ్ ముండా హాకీ స్టేడియంలో జరిగే మహిళల హాకీ ఇండియా లీగ్ ( HIL)లో, JSW సూర్మా హాకీ క్లబ్ జట్టు -- ఢిల్లీ SG పైపర్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుంది. కాగా, పురుషుల విభాగంలో, శ్రాచి రార్హ్ బెంగాల్ టైగర్స్ జట్టు, రూర్కెలాలోని బిర్సా ముండా హాకీ స్టేడియంలో JSW సూర్మా హాకీ క్లబ్‌తో తలపడనుంది, ఈ మ్యాచ్ రాత్రి 8:15 గంటలకు ప్రారంభం కానుంది.

**NSD**

**GAZA CEASEFIRE**

గాజాలోని హమాస్ చెర నుండి విడుదలైన మొదటి ముగ్గురు  ఇజ్రాయెల్ బందీలు తమ దేశం చేరుకున్నారు. ఇజ్రాయెల్ , హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన మొదటి రోజున, ముగ్గురు ఇజ్రాయెల్ మహిళలు నిన్న విడుదలయ్యారు.    471 రోజుల  పాటు వారు హమాస్ చెరలో ఉన్నారు.   బ్రిటిష్-ఇజ్రాయెల్‌కు చెందిన ఎమిలీ డమారి    ;  వెటర్నరీ నర్సు డోరాన్ స్టెయిన్‌బ్రెచర్  ;   రోమి గోనెన్‌లను అక్టోబర్      7,  2023న నోవా సంగీత ఉత్సవం జరుగుతుండగా హమాస్ వారిని బందీలుగా పట్టుకెళ్లింది.

**NSD**

## SAIF ALI KHAN

ప్రముఖ బాలీవుడ్  నటుడు సైఫ్ అలీ ఖాన్ పై దాడి కేసులో    ప్రధాన నిందితుడు  బంగ్లాదేశ్ పౌరుడు షరీఫుల్ ఇస్లాం షెహజాద్ ను ముంబై కోర్టు ఐదు రోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. బాంద్రా   లోని ఆయన   నివాసంలో గురువారం  అర్ధరాత్రి సైఫ్ పై    దాడి చేసి గాయపరిచినట్లు షెహజాద్ పై ఆరోపణలు నమోదయ్యాయి.

**NSD**

## WORLD ECONOMIC FORUM

The 55th World Economic Forum (WEF) Annual Meeting will begin today at Davos in Switzerland. During the five day event, India's model of inclusive growth and digital revolution will be highlighted. Indian delegation will be spearheaded by Information and Broadcasting Minister Ashwini Vaishnaw along with Jal Shakti Minister C R Patil, Civil Aviation Minister K. Rammohan Naidu, Food Processing Industries Minister Chirag Paswan and Minister of State for Skill Development and Entrepreneurship Jayant Chaudhary.

**<><><>**

## AIPOC

The 85th session of the prestigious All India Presiding Officers' Conference (AIPOC) will begin today in Patna. Lok Sabha Speaker Om Birla will inaugurate the two-day conference, which is being held in Bihar after an interval of 43 years. Presiding officers from different legislative bodies across the country, Lok Sabha and Rajya Sabha will discuss the theme, 75th Anniversary of Constitution: Contribution of Parliament and State Legislative Bodies in Strengthening Constitutional Values.

<><><>

**DONALD TRUMP OATH**

Donald Trump will take oath as 47th President of United States today. The presidential oath will be held in the presence of United States Chief Justice John Roberts in Washington DC. The swearing-in ceremony is scheduled to start at 8:30 pm IST. Mr Trump will also deliver his inaugural address as part of the official transfer of power. JD Vance will be sworn-in as US Vice President. Several foreign leaders are expected to attend the swearing-in ceremony. External Affairs Minister S Jaishankar will represent India at the ceremony. The guests will also include Elon Musk of Tesla, Jeff Bezos of Amazon, Mark Zuckerberg of Meta, Tim Cook of Apple and Sam Altman of OpenAI. Ahead of his oath, 78-year old Trump addressed supporters at a victory rally in Washington DC last night. He told a packed arena that he plans to sign a host of executive orders on the first day of his presidency.

<><><>

**SAIF ALI KHAN**

A Mumbai court has remanded Bangladeshi citizen Shariful Islam Shehzad, an accused in actor Saif Ali Khan attack case, to five days police custody. Shehzad is accused of attacking and injuring actor Saif Ali Khan on Thursday after being caught trespassing at the actor's Bandra residence.

<><><>

**EPFO**

Employees' Provident Fund Organization (EPFO) has simplified the online process of updating member profiles. Members whose Universal Account Number has already been validated through Aadhaar can update their profile like name, date of birth, gender, nationality, father or mother's name, date of joining and date of leaving themselves without the requirement of uploading any document.

<><><>

**GAZA CEASEFIRE**

The first three hostages released from Hamas captivity in Gaza have arrived in Israel. Three Israeli women were finally freed yesterday after 471 days in captivity, on the first day of a ceasefire agreement between Israel and Hamas. Emily Damari, a British-Israeli; Doron Steinbrecher, a veterinary nurse; and Romi Gonen, had been abducted from the Nova music festival by Hamas on October 7, 2023.

<><><>

**KHO KHO WORLD CUP**

Team India created history by winning both the men's and women's titles at the first-ever Kho Kho World Cup. The Indian teams showed great speed, strategy, and skill to claim the trophies at the Indira Gandhi Indoor Stadium, last night. The Indian men’s team won their final match against Nepal with a strong score of 54-36. Earlier, the Indian women’s team defeated Nepal in their final with an impressive score of 78-40. Both teams played their finals against Nepal and performed brilliantly.

**SHUKLA MP-I 20.01.2025**

**PREZ-PM - KHO KHO**

President Droupadi Murmu has congratulated the Indian Men and Women's team on winning the first ever Kho Kho World Cup. In a social media post, she said that players have demonstrated supremacy in this traditional game of the country. President Murmu said that the historic success of our girls and boys will inspire the youth of the nation, making the game more popular. Prime Minister Narendra Modi has also congratulated both the teams and said that the historic victory is a result of their unparalleled skill, determination and teamwork. Mr Modi said, this triumph has brought more spotlight to one of India’s oldest traditional sports, inspiring countless young athletes across the nation.

**<><>DIPENDRA/AMAN/0728**

**TRIPTI::SUSHMA DP-I 20.01.2025**

**MAHAKUMBH - FOOD SAFETY**

Food Safety and Standards Authority of India (FSSAI) has enforced robust measures at a massive scale to ensure the availability of safe and hygienic food for millions of devotees, at the Maha Kumbh 2025 underway in Prayagraj. By deploying Food Safety Officers, Mobile Food Testing Labs (Food Safety on Wheels), and through awareness campaigns, FSSAI is at the forefront of ensuring food safety during Maha Kumbh Mela.

**TRIPTI DP-I 20.01.2025**

**JAISHANKAR - JAPAN & AUSTRALIA**

External Affairs Minister Dr S Jaishankar today met Japan's Foreign Minister Takeshi Iwaya in Washington DC. In a social media post, Dr Jaishankar said, they discussed the progress in their bilateral cooperation and developments pertaining to Quad. Dr Jaishankar also met Foreign Affairs Minister of Australian Penny Wong.

<><>DIPENDRA/1147

**TRIPTI DP-I 20.01.2025**

**POST - 75 YEAR CONSTITUTION**

The Department of Posts has organized a three-day event to mark the celebration of 75 Years of the adoption of constitution of India in New Delhi. The event is taking place at the National Philatelic Museum and offerring a variety of fun and engaging activities for visitors of all ages. It aims to engage citizens in reflecting on the values enshrined in the Constitution while fostering a sense of unity and national pride. During the celebration, exhibition, quiz, stamp safari and letter writing competition will be organised. Communications Minister Jyotiraditya Scindia visited the museum of philately today. Talking to reporters, Mr Scindia said that the Indian Constitution is our guiding light to take the country on the path of progress and prosperity. He said, the students were brought to this museum to give them awareness about the Constitution, philately, and India Post.

**(Byte - Jyotiraditya Scindia)**

https://x.com/PTI_News/status/1881214875038605729

<><>DIPENDRA/1148

**SHUKLA MP-I 20.01.2025**

**MANDAVIYA - INFORMAL SECTOR**

Labour and Employment Minister Dr. Mansukh Mandaviya will inaugurate a two-day international seminar on Formalization and Social Security Coverage for Workers in the informal sector in New Delhi today. The primary objective of this seminar is to enhance stakeholders' capacity in extending social protection to informal workers. The seminar will bring together a diverse group of stakeholders, including policymakers, social security administrators, and experts from social security organizations from countries in the Asia-Pacific region. Over 150 participants will share insights, strategies, and solutions regarding the formalization of informal workers and extension of social security coverage to them.

**CB/DIPENDRA/0441**

**TRIPTI DP-II 20.01.2025**

**DAY HOCKEY-HIL**

In the Women’s Hockey India League (HIL), JSW Soorma Hockey Club will take on Delhi SG Pipers today at the Marang Gomke Jaipal Singh Munda Hockey Stadium in Ranchi. The match is scheduled to start at 6 PM

IST. In the Men’s section, Shrachi Rarh Bengal Tigers will face JSW Soorma Hockey Club at the Birsa Munda Hockey Stadium in Rourkela, with the match set to begin at 8:15 PM IST.

**<<>> MANIK/NET/1031**